క్లుప్తంగా

బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడిగా వెంకన్న



నెహ్రూసెంటర్: బీకేఎంయూ జాతీయ సమితి సభ్యులుగా జిల్లా కేంద్రంలోని కొండపల్లి గోపాల్‌నగర్ కాలనీకి చెందిన చింతకుంట్ల వెంకన్న ఎన్నిక య్యాడు. ఈనెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బిహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగిన సంఘం జాతీయ మహాసభ ల్లో ఎన్నుకున్నట్లు తెలిపాడు.

ఇంద్రజాల తేజం అవార్డు ప్రదానం



డోర్నకల్: మండలంలోని రావిగూడెం గ్రామా నికి చెందిన సీనియర్ మిమిక్రీ కళాకారుడు జుజ్జూరి వెంకటేశ్వర్లు ఇంద్రజాల తేజం అవార్డు అందుకున్నాడు. గుంటూరులో ఏపీ మెజీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ నుంచి వెంకటేశ్వర్లు ఇంద్రజాల తేజం అవార్డు అందుకున్నాడు.

కొమురం భీంకు నివాళి



కొత్తగూడ: ఆదివాసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో కొమురం భీం వర్ధంతి సందర్భంగా భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. భీం ఆశయ సాధనకు ఆదివాసీ ఉద్యోగులు కృషి చేయాలని నినదించారు. కార్యక్రమంలో వాసం వీరస్వా మి, సాయిలు, రాజమ్మ, భాగ్యమ్మ, ప్రభాకర్, బండ సమ్మయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

గూడూరు: పేదల అభివృద్ధి కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయ సాధ నకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని సీపీఐ (ఎం ఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అమరవీరుల వారోత్స వాలను పురస్కరించుకొని ఆదివారం జెండా ఆవిష్కరించారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, కొమురమల్లు, మొదీన్, జంపయ్య, లక్ష్మయ్య, వెంకన్న, సమ్మయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించండి



కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో మహబూబాబాద్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిం చాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మీ అన్నారు. ఆదివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇం టింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గం డు సావిత్రమ్మ, సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎన్నికల ఇన్‌చార్జ్ జాటోత్ హరీశ్‌నాయక్, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, బేతమల్ల చంద్రయ్య పాల్గొన్నారు.

నిన్న బీఆర్‌ఎస్.. నేడు కాంగ్రెస్‌లోకి..



మహబూబాబాద్ రూరల్: మండలంలోని కాం గ్రెస్ పార్టీకి చెందిన మాధవాపురం ఎంపీటీసీ సభ్యుడు ఇస్లావత్ నరేష్, మాజీ ఎంపీటీసీ బోడ లచ్చునాయక్ శనివారం రాత్రి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మళ్లీ వారిద్దరూ ఆదివారం ఉదయమే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ సమక్షం లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

బయ్యారం: ఈ నెల 17,18,19 హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టిం గ్ పోటీలకు జిల్లా జట్టును ఆదివారం ఎంపికచే శారు. నామాలపాడు ఏకలవ్య పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, కోచ్ విజయనిర్మల, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షుడు అమర్‌సింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

- మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్

కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం ఇనుగుర్తి, కేసముద్రం మం డల కేంద్రాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సం క్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాగా కేస ముద్రం స్టేషన్‌లో పట్టణ బీఆర్‌ఎస్ కార్యదర్శి తరాల వీరేష్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి మురళీనాయక్ ఆహ్వానిం చారు. కార్యక్రమంలో ఇనుగుర్తి, కేసముద్రం మం డల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రూనాయక్, పట్టణ అధ్యక్షుడు రావుల మురళీ, అయూబ్‌ఖాన్, వీరేంద ర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి

నెల్లికుదురు: కాంగ్రెస్‌కు కంచుకోట అయిన మాన కోట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని మురళీ నాయక్ కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇను గుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో మురళి నాయక్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, సతీష్, శ్రీనివాస్, ప్రద్వీరాజ్, ప్రకాష్, వెంకన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న మురళీనాయక్

కాంగ్రెస్‌లో చేరిక

మహబూబాబాద్ రూరల్: మానుకోట మున్సిపా లిటీ పరిధిలోని 9, 10 వార్డులు శనిగపురం గ్రామం లో 1500 మంది బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ కం డువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు. కార్యక్రమంలో నాయకుడు రామరాజు భిక్షపతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అం జయ్య, ఉమా మురళీనాయక్, కౌన్సిలర్ భూక్య శ్రీను, పోతురాజు రాజు, శంతన్ రామరాజు, తదిత రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మానుకోట గడ్డపై ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వీఎస్.లక్ష్మీపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మీసాల వెంకన్న అన్నారు. ఆదివారం గ్రామంలో మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా మురళీనాయక్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య, బుచ్చయ్య, లిం గన్న, నర్సయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

గార్ల: మండలంలోని మద్దివంచ, కొత్తతండా గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన 15 కుటుంబాలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియా కుల రామారావు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు వెంక ట్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సుందర్, రవి, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే పాలకుర్తి సమగ్రాభివృద్ధి

తొర్రూరు: అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులకే పట్టం కట్టాలని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్ అన్నారు. పాలకుర్తి బీజేపీ అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం డివిజన్ కేంద్రం లోని పలు వార్డుల్లో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పాలకుర్తి సమగ్రాభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమన్నారు. ప్రచారంలో కౌన్సిలర్ శంకర్, నాయకులు రాజశేఖర్, రవిబాబు, యాకయ్య, రాజేష్, రవి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన నాయకు లు బీజేపీ జిల్లా కోశాధికారి శ్యామ్ సుందర్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీలో చేరారు. కార్యక్ర మంలో నాయకులు శోభన్, రాజు, జాటోత్ సం తోష్, పరమేశ్వర్ శ్రీధర్, పద్మ, రాజు, నసీదుద్దీన్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, మేరెడ్డి సురేందర్, ఓర్సు పద్మ పాల్గొన్నారు.



తొర్రూరు: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

దొరల పాలనకు స్వస్తి పలకాలి



చిన్నగూడూరు: మాట్లాడుతున్న సుధాకర్ రెడ్డి

చిన్నగూడూరు: ఎన్నికల హామీలను మరచి తమ గారడీ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ దొరల పాలన సాగిస్తున్న కేసీఆర్‌కు రానున్న ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభు త్వం యువత జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, స్టాలిన్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలను ఓడించండి

నెహ్రూసెంటర్: ప్రజావ్యతిరేక బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ఆదివారం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలన ప్రజలకు నచ్చక ఓడించేందుకు సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల సన్నద్ధత సమావేశం ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి: డీఎస్ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని నేరడ శివారు చీమ్లాతండా జీపీలో డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగు లోత్ రవినాయక్, సర్పంచ్ భూక్య మంగీలాల్ నాయక్, ఉప సర్పంచ్ వెంకన్న, నాయకులు చిం గ్యానాయక్, సుందర్, శ్రీను, భద్రు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం కేంద్రంతోపాటు గున్నెపల్లి, రేపోని, నిదానపురం, వాల్యతండా, బీరిసెట్టిగూడెం గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు రెడ్యానాయక్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు వేణు, సహకార సం ఘం చైర్మన్ రాము, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: రెడ్యానాయక్ గెలుపు కోసం మం డలంలోని వీరారం గ్రామ పంచాయతీ పరిధిలో మహిళలతో కలిసి సర్పంచ్ అజ్మీర పద్మహరి ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర జిక్కి, అలివేలు, సోమలక్ష్మి, వెంక టమ్మ, శీలం పద్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.



కురవి: చీమ్లా తండాలో ఓటు వేయాలని కోరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

గిరిజనుల మద్దతు బీఆర్‌ఎస్‌కే

డోర్నకల్: అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు బీఆర్‌ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతున్నారని బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల నాయకులు ఆంగోత్ లచ్చునాయక్ తెలిపారు. మండలంలోని అందనాలపాడు శివారు కొత్తతండాలో ఆదివారం రెడ్యానాయక్‌ను గెలిపిం చాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆంగోత్ రమేష్, భద్రు, రాం చంద్రు, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కూలి రేట్లు పెంచాలి

బయ్యారం: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెం చాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు మదార్ అన్నారు. మండలంలోని అల్లిగూడెంలో ఆదివారం నిర్వహిం చిన హమాలీ జనరల్ బాడీ సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగటం ద్వారా సామాన్యుల పరిస్థితి దయ నీయంగా మారుతుందన్నారు. హమాలీలకు కూలీ రేట్లు పెంచేందుకు వ్యాపారులు ముందుకు రావాల న్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

వర్గవిభేదాలు లేకుండా పని చేయాలి

మరిపెడ రూరల్: వర్గవిభేదాలు లేకుండా బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యతగా రెడ్యానాయక్ గెలుపునకు కృషి చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయ కుడుకొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మరిపెడ మండలం గిరిపురం, రూప్‌సింగ్ తండా లో బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, సర్పంచులు పెద్దపోయిన జనార్దన్, గుగులోతు పాకనాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పట్ల మల్లయ్య, ఉపసర్పంచ్ సుమలత సురేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కూలాయా..? కూల్చారా..?

- చర్చనీయాంశమైన శిలాఫలకాల నేలమట్టం

డోర్నకల్: డోర్నకల్ మండలం కస్నాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సమ్మక్క, సారక్క గద్దెల సమీపంలో రెండు శిలాఫలకాలు నేలమట్టమవడం స్థానికంగా చర్చాంశనీయమైంది. కస్నాతండా సమీపంలో డోర్నకల్ పీఏసీఎస్ కార్యాలయం తోపాటు గోడౌన్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించు కుని ఏర్పాటు చేసిన శిలాఫలకంతోపాటు అక్టోబర్ 2న ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం కోసం శంకుస్థా పన చేసిన శిలాఫలకాలను గతంలో అప్పటి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆవిష్కరించారు.



నేలమట్టమైన ఆరోగ్య ఉపకేంద్రం శిలాఫలకం



పీఏసీఎస్ కార్యాలయం ఎదురుగా..

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శిలాఫలకాలు కూలాయా, ఎవరైనా కూల్చారా అనే అంశం స్థానికంగా చర్చనీయాంశమైంది.

ద్విచక్ర వాహనం దగ్ధం

మహబూబాబాద్ రూరల్: మండలంలోని జంగిలి గొండ గ్రామంలో ఓ వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహ నాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి దగ్ధం చేశారు. ఈ సంఘటనపై రూరల్ ఎస్సై రాం చరణ్ ను వివరణ కోరగా బాధితుడి నుంచి ఫిర్యాదు రాలేదన్నారు.

‘చలో ఢిల్లీ’ విజయవంతం చేయాలి



సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

నెహ్రూసెంటర్: దళితుల హక్కుల సాధన, సామా జిక న్యాయం కోసం డిసెంబర్ 4వ తేదీన జరగ నున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. దళితుల హక్కుల సాధన కోసం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా దళిత ఉద్యమ నేత సూర్ణపు సోమయ్య మొదటి సంతకం చేసి ప్రారంభించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కోటి మందితో సంతకాల సేకరణ చేపట్టి దళితుల సత్తా చాటుతామన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ దళిత, గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ప్రజలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. రాజ్యాంగ హక్కులను అమలు చేయాలని కోరుతూ సంతకాలను సేకరించి రాష్ట్రపతికి పంపిస్తామ న్నారు. కార్యక్రమంలో మహేష్, యాకయ్య, మహేందర్, వెంకటేశ్వర్లు, సైదులు, సావిత్రి, విజయలక్ష్మీ, శ్రావణి, వీరన్న పాల్గొన్నారు.

ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలి

మహబూబాబాద్ అర్బన్: రాజ్యాంగం రక్షణ కోసం ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గూగులోత్ శేఖర్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మార్నిం గ్ వాక్‌లో భాగంగా ప్రచారం నిర్వహించారు. కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇన్ చార్జ్ దార ప్రసాద్ రావు, జిల్లా అధ్యక్షుడు ఇసంపెల్లి ఉపేందర్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ నరేష్ నాయక్, నాయకులు బుచ్చి రాములు పాల్గొన్నారు.

బీఎస్పీని గెలిపించాలి

డోర్నకల్: దళితులను అవమానించే వారికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఎస్పీ డోర్న కల్ అసెంబ్లీ అభ్యర్థి పార్వతీ కోరారు. మండలం లోని బూరుగుపాడు, దుబ్బతండా, తొడేళ్లగూడెం, వెన్నారం తదితర గ్రామాల్లో ఆదివారం నిర్వహిం చిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దొరల పాలనకు చరమగీతం పాడేందుకు బీఎస్పీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయకాంత్, నాగన్న, ఉపేందర్, పరశురాములు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న శేఖర్‌నాయక్

సంక్షిప్త సమాచారం

యుద్ధభేరి సభకు తరలిన నాయకులు

నెహ్రూసెంటర్: హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగల యుద్ధభేరి సభకు మహబూబాబాద్ జిల్లా నుంచి ఎంఆర్‌పీఎస్ టీఎస్ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ.. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఇందిరాపార్క్ వద్ద జరిగిన సభ విజయవంతమైందన్నారు. సీహెచ్ రాధా, సుధా, రమా, రజిత, పద్మ, జ్యోతి, రేణుక, పులి శ్రీను, బాలరాజు, నాగరాజు, ఉపేందర్, స్వామి పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



కేసముద్రం: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శాం తిభద్రతలను కాపాడేందుకు ఆదివారం పోలీసు లు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ రమేష్ నాయక్, ఎస్సై కోగిల తిరుపతి, సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

యాకమ్మకు ఉత్తమ రచయిత్రి అవార్డు

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ ఉస్మా నియా విశ్వవిద్యాలయం దుర్గాబాయి కళాశాల లిటరసీ హౌస్‌లో జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మకు ఉత్తమ రచయిత్రి అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు.

రెడ్యాను కలిసిన యువ ఓటర్లు

చిన్నగూడూరు: నర్సింహులపేట మండలం నర్సింహపురం, బంజర గ్రామాలకు చెందిన యువ ఓటర్లు మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ఆదివారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలు, నాయకులు ఆయూబ్‌పాషా, వీరన్న, నరేష్ ఉన్నారు.

యువత రాజకీయాల్లో రాణించాలి

మరిపెడ రూరల్: యువత రాజకీయ రంగంలో కూడా రాణించాలని మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచం ద్ర అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని నర్సిం హుల మండలం నర్సంహపురం, బంజర గ్రామా లకు చెందిన బీఆర్‌ఎస్ యువకులు పెద్ద సం ఖ్యలో తరలివచ్చి మరిపెడ మండలం ఎల్లంపే టలో రవిచంద్రను ఆదివారం మర్యాదపూర్వకం గా కలిశారు.

సంస్మరణ సభలను నిర్వహించాలి

దంతాలపల్లి: మండలంతోపాటు డివిజన్, పరిధిలో గల గ్రామాలలో అమరవీరుల సంస్మర ణ సభలు విస్తృతంగా నిర్వహించాలని సీపీఐ ఎం ఎల్ (న్యూడెమొక్రసీ) తొర్రూరు డివిజన్ కార్యద ర్శి ఊడుగుల లింగన్న ఆదివారం తెలిపారు.

ఉద్యమకారులను పట్టించుకోని ప్రభుత్వం

దంతాలపల్లి: బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఉద్యమకారులు ధర్మారపు వెంకన్న, గొడి శాల సంజీవరావు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. ప్రాణాలను పణంగా పెట్టి ఉద్య మాలు నిర్వహిస్తే ఉద్యమకారులను పక్కన పెట్టి ఉద్యమ ద్రోహులకు పదవులు ఇస్తున్నారన్నారు. ఉద్యమకారులంతా ఏకమై ఐక్య కార్యాచరణ ప్రక టించి ఈ ఎన్నికల్లో ఎదురు తిరుగుతామని తెలిపారు.

36 మంది బైండోవర్



మహబూబాబాద్ రూరల్: సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో వివిధ కేసుల్లో ఉన్న 36 మందిని తహ సీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని మహ బూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ ఆదివారం తెలిపాడు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమ యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వారందరిని బైండోవర్ చేశామన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

డోర్నకల్: స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో రోడ్డు ప్రమా దంలో గాయపడ్డ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందాడు. స్థానిక పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. అంబేడ్కర్‌నగర్‌కు చెందిన జువ్వా కిల్లీరావు(48) శనివారం రోడ్డుపై నడుచుకుంటూ వస్తుండగా గార్లకు చెందిన సమీర్ స్కూటీ నడుపు కుంటూ వచ్చి ఢీకొట్టడంతో కిల్లీరావుకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో మహ బూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం మృతి చెందాడు. మృ తుడి సోదరుడు లాజరస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



మహబూబాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు చిత్తారి సోమన్న అన్నారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ రేవంత్ రెడ్డి నివాసంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలసి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నా మని ఆదివారం ప్రకటించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయ కులు కోట శ్రీను, సతీష్, మాండ్ల రవి, మోహన్, రాజ్, రంజిత్, రషీద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా పాలడుగు భాస్కర్

గార్ల: ఖమ్మం జిల్లా మదిర నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా గార్లవాసి పాలడుగు భాస్కర్ పోటీ చేస్తున్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మి నేని వీరభద్రం ఆదివారం ప్రకటించాడు. ఈ సం దర్భంగా గార్లలో సీపీఎం పార్టీ శ్రేణులు కందు నూరి శ్రీనివాసరావు, పెద్దవెంకటేశ్వర్లు, ఈశ్వర్ లింగం, సత్యవతి, నాగమణి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించాలి



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలు

తొర్రూరు: రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని అమ్మా పురం, వెలికట్ట, ఖానాపురం, జీకే తండా, ధర్మా తం డా, ఫత్తేపురం గ్రామాల నుంచి ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం డివిజన్ కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, నాయకులు కిషోర్‌రెడ్డి, డాక్టర్ సోమేశ్వర్‌రావు తదిత రులు పాల్గొన్నారు.

దయాకర్‌రావు మళ్లీ గెలవాలి

తొర్రూరు రూరల్: నియోజకవర్గానికి మంచి చేసిన మంత్రి దయాకర్‌రావు మళ్లీ గెలవాలని ఆదివారం మండలంలోని గుర్తూరు నుంచి తొర్రూరు శివారు భద్రకాళి ఆలయం వరకు గ్రామ దయన్న యువ సేన నాయకులు పాదయాత్ర చేపట్టారు. పాదయా త్రలో దయన్న యువసేన అధ్యక్షుడు నవీన్, ఉపా ధ్యక్షుడు రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, నాయకులు రంజిత్, మధు, నితిన్, రమేష్, సాగర్ పాల్గొన్నారు.

ఎర్రబెల్లికి మద్దతుగా నిలవాలి

పెద్దవంగర: నిత్యం కష్టాల్లో పాలుపంచుకన్న మం త్రి దయాకర్‌రావుకు మద్దతుగా నిలవాలని బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. దయా కర్‌రావు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమా రెడ్డి, సుధాకర్, సునీల్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏఎల్‌ఓ ఆఫీసు ఏర్పాటు చేయాలి



కేసముద్రం: పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతున్న కేసముద్రం మండల కేం ద్రంలో ఏఎల్‌ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో చాగంటి కిషన్ అధ్యక్షతన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఎల్‌ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఏఎల్‌ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడాలని తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రాజమౌళి, జయరాజు, మంగమ్మ, రజిని, ప్రమీల పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ : 9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్, (S.R) : 7997958185
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646